చ. తెనుఁగున దేటగాఁ గథలు దెల్పినఁ గావ్యము పొందు లేదు మె
త్తన పస చాల దండ్రు విశదంబుగ సంస్కృతశబ్ద మూఁదఁ జె
ప్పిన నవి దర్భముండ్లనుచుఁ బెట్టరు వీనులఁ గావునన్ రుచుల్
దనరఁ దెనుంగువేశియును దద్భవముం గలయంగఁ జెప్పెదన్. 32

క. పదిలముగ మృదులవచనా
స్పదపదసంపదల రసము పదనిడక మహా
పదముల నైనను జల్లులఁ
బొదుపెట్టిన దుడుకుఁగవిత[1] పొదలునెసభలన్. 33

ఆ.వె. తనవచోనిశేష మెనయక పూర్వక
భాషితోక్తిఁ జెప్పు టేమికడిఁది
యొకఁడు గోలవట్టి యొయ్యనఁ గొనిపోవ
నంధుఁ డెచటికైన నరుగుటపుదె. 34

ఉ. ఈసరసోక్తికావ్య మొకఁ డిమ్ముల సంస్కృతభాష నచ్చుగాఁ
జేసిన నట్ల వీఁడు మఱి చేయుట యేటిది యంచుఁ జెప్పఁగాఁ
జేసి యనాదరం బురక చేయకుఁడీ విలుకాఁడు తూఁటుగా
నేసిన నండె పాఱ మఱి యేసినవానిద సూటిగావునన్. 35

చ. తెలుఁగున కెల్లఁ దల్లి యగుఁ దెల్లము సంస్కృతభాష యందులోఁ
బలుకు లెఱుంగుచోఁ బదవిభాగము నన్వయ మర్థమంచు నీ
మలకలకంటె నంచుల సమర్మము దేటతెనుంగ యొప్పు నా
కొలఁది ప్రియంబు గాదె చెఱకు ద్దినుకంటె రసంబు గ్రోలినన్. 36

క. పురమథుజలలీలాంబుధి
పరిణయనయవిప్రలంభ పతిగుణసుత భా

1. దుండుకవిత

క. నావు(డు నావీరవరుం
డావిప్రునిచేతc బోcక లాకులు విరులుꣳ
రోవెలయుం దగc బంపిన
నావెలcదియు నందుకొావియె నతివిస్మిత యై. 237

సీ. అయ్యెడ దశరథునాజ్ఞపోలిక బ్రహ్మ
 కట్టడిc గాలంబు గడవరాక
జనకజ కెనయైన దినలక్ష్మి తనతోడు
 నీడకై వడిc దోడc గూడినడువ
సౌమిత్రిగతి [1]మునిసవనంబునకు మున్ను
 దోడై నయరుణుంతు తోడుగాcగ
సాకేతపురిలోన జనులవక్త్రింబుల
 నడువున జలజము ల్వాడువాఱc
తే.గీ. గైకవంకవారిపగిదిc గలువ లుబ్బc
జిత్రకూటముక్రియ నస్తశిఖరి దాcటి
రాక్షసులభంగి నటc దిమిరంబునడువ
వనముసొచ్చె రఘువరునివరుస వినుcడు. 238

ఆ.వె. గడియకుడుకభంగి గ్రహరాజు జలధిలో
వ్రాలc జుక్కలు దలcబ్రాలుగాcగc
గెంపు హోమవహ్నిక్రియ నొప్పcగా ద్విజ
రాజు పెండ్లియాడె రాత్రిసతిని. 239

క. నలcగినవిరులును గుఱుమా
పులయిన చీరలును నుదుటి బొట్టులు నెడగా
జులుc గమ్మటాకులును సొ
మ్ములుగాc దమక్రంతలందు మురిసిరి జంతల్. 240

---

1. సాహసమునకుమున్నుగా.

ఆ.వె. మనసుదేఱఁజూచియును జూడకున్నట్లు
దృఢముగాఁగఁ జోరదృష్టి నడఁగి
జంకిమీఁదనొడిసిశార్దూలదృష్టిఁబైఁ
బడుటసురియకాండ్ర పంతమిదియ. 62

క. తొమ్మిదిదృష్టులలో నా
యిమ్మగు పులిదృష్టిఁ జొచ్చి యెమతొమ్ము కతా
రమ్మున నది తొలుపోటుగ
గ్రుమ్మెద నేనొండు లేక కుంభినిఁ గూలఁగ. 63

వ. అనుడు వింతపంతంబుల కచ్చెరు వంది పొందుగాఁ జూచి విడువుం దన భట్టియు నంగాధీశ్వరుండును నిలువంబడి విస్తారంబు గలుగ వైహాళి దీర్చి యెల్లజనులం గూర్చుండనిడి గలబపుట్టకుండ నెడ నెడం దలవరుల నిలిపి పట్టెడువారల మాట మాటలలోనఁ బట్టుం దని నియమించి నలువురుబంట్లు నడుమనిడి కతారంబు లొక్కొకొలందిగాఁ గొలిచి నిమ్మపండ్ల దొడసి యెడ గలుగ బంట్లచేతి కిచ్చినం బుమ్మకొని యవ్వీరులు చూచువారిచూపుగముల కెల్లఁ దార లక్ష్యంబు లగుచు ధీరధీరంబుగఁ జొచ్చి. 64

క. గ్రింగెడు కృష్ణోరగముల
భంగి న్బెబ్బులులక్రియ నిభంబులకరణిఁ
సింగములభాతి నలవడు
సంగతితోఁ గదిసి రెల్లజనులుం బొగడఁ. 65

వ. కదియుచుం గలహకంటకుండు తెలిసి పొడువు మోయన్న యని తెలుపుచు ఘాతగొనంగ నోహో చాలుం బట్టుం దని యిద్దఱం బట్టించి భట్టి నృపుని దగ్గఱందెచ్చి వీరిజగడంబులు సంతసపడియె[1] ననిన. 66

---

1. వీరి జగడంబులంతరపడియె.

